GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 284 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం : జూన్-04-2024 | పేజీలు : 3

## ఆత్మహత్య చేసుకున్న ఐఏఎస్ దంపతుల కూతురు



**టి మీడియా, జూన్ 3,ముంబై:**
ఐఏఎస్ దంపతులకు చెందిన 27 ఏళ్ల కూతురు ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన ముంబైలో జరిగింది. సౌత్ ముంబైలోని 10వ ఫ్లోర్ నుంచి ఆమె కిందకు దూకి బలవన్మరణానికి పాల్పడింది. బాధితురాలిని లిపిగా గుర్తించారు. మహారాష్ట్ర సెక్రటేరియేట్ వద్ద ఉన్న సురుచి అపార్ట్‌మెంట్‌లో ఆమె తెల్లవారుజామున 4 గంటలకు సూసైడ్ చేసుకున్నది. హర్యానాలోని సోనిపట్‌లో ఆమె ఎల్‌ఎల్‌బీ కోర్సు చదువుతున్నది. అకాడమిక్స్ గురించి ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. దాని వల్లే ఆమె బలవన్మరణానికి పాల్పడి ఉంటుందని అంచనా వేస్తున్నారు. సూసైడ్ నోట్ రాసినట్లు పోలీసులు గుర్తించారు. అసహజ మరణం కింద కేసును కఫే పరేడ్ పోలీసు స్టేషన్‌లో రిజిస్టర్ చేశారు. లిపి తండ్రి మహారాష్ట్ర ఉన్నత విద్యాశాఖలో ప్రిన్సిపల్ సెక్రటరీ. ఇక ఆమె తల్లి రాధికా రస్తోగి.. రాష్ట్ర ప్రభుత్వంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా పనిచేస్తున్నారు.



## ఎన్నికల ఫలితాల దాకా వేచి ఉండాల

### కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ

**టి మీడియా, జూన్ 3, ఢిల్లీ :**
లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డిఎ, ఇండియా బ్లాక్‌లు గట్టిగా తలపడ్డాయి. ఈ ఎన్నికల్లో ఎన్‌డిఎ కంటే.. 'ఇండియా బ్లాక్'నే విజయం సాధిస్తుందని ఆశావహ దృక్పథంతో ఉంది. ఈ నేపథ్యంలో జూన్ 1వ తేదీన ఎన్‌డిఎ కూటమికి 350కి పైగా సీట్లు వస్తాయని, ఇండియా బ్లాక్‌కి 100 లేదా 150 సీట్లు వస్తాయని.. దీంతో మరోసారి ఎన్‌డిఎనే అధికారంలోకి వచ్చే అవకాశముందని ఎగ్జిట్ పోల్స్ సర్వేలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కాదు.. ఎవరు గెలుస్తారన్నది ఎన్నికల ఫలితాల దాకా వేచి ఉండాలని కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అన్నారు.తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి 100వ జయంతి (జూన 3) వేడుక సందర్భంగా ఢిల్లీలోని డిఎంకె కార్యాలయానికి వెళ్లి సోనియాగాంధీ ఆయనకు నివాళులర్పించారు. సోనియాగాంధీతోపాటు ఇండియా బ్లాక్‌లోని మరికొన్ని పార్టీల నేతలు సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, సమాజ్‌వాది పార్టీ నేత రామ్ గోపాల్ యాదవ్‌లతోపాటు డిఎంకె పార్టీకి చెందిన సీనియర్ నాయకులు టిఆర్ బాలు, తిరుచ్చి శివ, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీలు డిఎంకె కార్యాలయంలో కరుణానిధికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సోనియాగాంధీ మీడియాతో మాట్లాడుతూ.. 'మనందరం వేచి ఉండాలి. ఎగ్జిట్‌పోల్స్‌కి వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు ఉంటాయని మేము ఆశిస్తున్నాము. డాక్టర్ కలైంగర్ కరుణానిధి జయంతి వేడుకల సందర్భంగా నా సహచరులతో ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. నేను అనేక సందర్భాల్లో కరుణానిధిని కలిశాను. ఆయన చెప్పే సలహాలు, సూచనలు ఎంతో ప్రయోజనం కలిగించాయి. ఆయనను కలవడం అదృష్టంగా భావిస్తున్నా.' అని ఆమె అన్నారు.

## సార్వత్రిక ఎన్నికల సంగ్రామం

# రిజల్ట్స్‌కు కౌంట్‌డౌన్

### ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం

- వెనువెంటనే ఫలితాలు విడుదల
- దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ
- ఇండియా కూటమిలోను టెన్షన్..



**టి మీడియా, జూన్ 3, ఢిల్లీ :**
లోక్‌సభ ఎన్నికల ఫలితాల విడుదలకు కౌంట్‌డౌన్ మొదలైంది.. మరికొన్ని గంటల్లో దేశవ్యాప్తంగా కౌంటింగ్ ప్రారంభం కానుంది.. ఫలితాలు కూడా వెనువెంటనే విడుదల కానున్నాయి. లోక్‌సభతోపాటు.. ఆంధ్రప్రదేశ్, ఒడిషా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మంగళవారం (జూన్4) ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది..

**ఇండియా కూటమిలో ఎగ్జిట్ పోల్స్ టెన్షన్..**

ఎన్నికల ఫలితాలకు ముందు ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు నేతల్లో టెన్షన్ పుట్టిస్తున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అన్ని కేంద్రంలో మోదీ సర్కార్ 3.0 ఖాయమంటూ పేర్కొన్నాయి.. అయితే.. కాంగ్రెస్ కూటమి (ఇండి కూటమి) తక్కువ సీట్లకే పరిమితమవుతుందని పేర్కొన్నాయి. దీంతో ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలపై బీజేపీ నేతలు సంబరపడుతుంటే.. ఇండియా కూటమి నేతలు మాత్రం.. అసలు పల్స్ వేరే ఉంటుంది.. వెయిట్ చేయండి అంటూ సమాధానమిస్తున్నాయి.

లోక్‌సభ ఎన్నికల ఫలితాల విడుదలకు కౌంట్‌డౌన్ మొదలైంది.. మరికొన్ని గంటల్లో దేశవ్యాప్తంగా కౌంటింగ్ ప్రారంభం కానుంది.. ఫలితాలు కూడా వెనువెంటనే విడుదల కానున్నాయి. లోక్‌సభతోపాటు.. ఆంధ్రప్రదేశ్, ఒడిషా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మంగళవారం (జూన్4) ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.. మొదటగా బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కొనసాగనుంది.. ఆ వెంటనే 8.30 నుంచి ఈవీఎంల లెక్కింపు కొనసాగుతుంది. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ లేనిచోట 8గంటలకే ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 543 లోక్‌సభ స్థానాల్లో.. ఇప్పటికే సూరత్ నియోజకవర్గంలో బీజేపీ ఏకగ్రీవంగా గెలిచింది. 542 స్థానాలకు కౌంటింగ్ జరుగుతుంది.. దీనికోసం కేంద్ర ఎన్నికల సంఘం భారీ ఏర్పాట్లు చేసింది.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా.. భారీగా బలగాలను మోహరించడంతోపాటు.. అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలిచ్చింది. అయితే, దాదాపు అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల పహరాలో కౌంటింగ్ జరగనుంది. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ 8 గంటలకు మొదలై.. కొన్ని నియోజకవర్గాల్లో రాత్రి వరకు కొనసాగనుంది. ఆయా నియోజకవర్గాల్లో గెలుపు, ఓటముల ప్రకటన తర్వాత ఎన్నికల అధికారులు సర్టిఫికెట్లను అందజేస్తారు.. కాగా.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ.. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమి మధ్య తీవ్ర పోటీ ఉండనుంది. అయితే.. ఎగ్జిట్ పోల్స్ మొత్తం మళ్లీ మోదీ 3.0 సర్కార్ వస్తుందని చెప్పిన నేపథ్యంలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది..

**ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ..**

ఆంధ్రప్రదేశ్‌లో సైతం లోక్‌సభ ఎన్నికలతోపాటు.. అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. 8గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ 8.30కి లో ఓట్ల మిగతా 2లో....

## ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు

- సిఇసి రాజీవ్ కుమార్



**టి మీడియా, జూన్ 3, న్యూఢిల్లీ :**
కేంద్ర ఎన్నికల సంఘం చరిత్రలోనే అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఓటర్లకు సిఇసి రాజీవ్ కుమార్ స్టాండింగ్ ఒయేషన్ (లేచి చప్పట్లు కొట్టడం) ఇచ్చారు. ఏడు విడతల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు రేపు (జూన్ 4వ తేదీన) వెల్లడి కానున్నాయి. ఈ నేపథ్యంలో రాజీవ్ కుమార్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిగతా 2లో...

## ఎంపీ అభ్యర్థులతో సీఎం జూమ్ మీటింగ్

- కౌంటింగ్ పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాల



**టి మీడియా, జూన్ 3,హైదరాబాద్:**
ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఫలితాలపై అమితాసక్తి నెలకొంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయనే దానిపై ఉత్కంఠ కొనసాగుతోంది. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోటీ ఉంటుందని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడించాయి. రెండు పార్టీలు అటు ఇటుగా సమాన స్థాయిలో సీట్లు గెలిచే అవకాశముందని సర్వే సంస్థలు అంచనా వేశాయి.ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్షీ, 17 మంది ఎంపీ అభ్యర్థులు సమావేశంలో పాల్గొన్నారు. కౌంటింగ్ 2లో...

## తెలంగాణను తాకిన నైరుతి రుతుపవనాలు

- నాగర్‌కర్నూలు, గద్వాల, నల్గొండ మీదుగా ప్రవేశించాయి



**టి మీడియా, జూన్ 3,హైదరాబాద్:**
దేశంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. నాలుగు రోజుల క్రితం మే 30న కేరళలోకి ప్రవేశించిన రుతుపవనాలు కర్ణాటక మీదుగా ఏపీలోని రాయలసీమలోకి ఎంటర్ అయ్యాయి. తెలంగాణను తాకాయి. నాగర్‌కర్నూలు, గద్వాల, నల్గొండ మీదుగా ఈ రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయిసాధారణంగా జూన్ రెండో వారంలో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తుంటాయి. కానీ ఈ సారి వారం ముందుగానే రాష్ట్రంలోకి ఆగమనం జరిగింది. ఈ సారి సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలోని పలుచోట్ల సోమవారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక మంగళవారం నుంచి 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది.ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. కాగా ఆదివారం హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి.



## తెలంగాణ సెక్రటేరియట్‌లో వాస్తు మార్పులు

3 లో

## రూ.1100 కోట్ల నేరం జరిగింది

- కవిత ప్రాత ఉంది- ఈడీ చార్జ్‌షీట్



**టి మీడియా, జూన్ 3,ఢిల్లీ:**
లిక్కర్ స్కామ్ కేసులో కవితపైన దాఖలు చేసిన చార్జ్ షీటులో ఈడీ కీలక అంశాలు ప్రస్తావించింది. కవితపై అభియోగాలు నమోదు చేసిన ఈడీ.. 1100 కోట్ల రూపాయల నేరం జరిగిందని పేర్కొంది. రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్ పొందిందని తెలిపింది. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చారని ఈడీ అధికారులు చెప్పారు. డిజిటల్ ఆధారాలను కవిత ధ్వంసం చేశారని తెలిపారు. రూ.292 కోట్ల నేరంలో కవిత పాత్ర ఉందని తెలిపింది ఈడీ.పీఎంఎల్ఏ సెక్షన్ 44, 45 కింద సప్లమెంటరీ ఛార్జ్ షీట్ ను దాఖలు చేసిన ఈడీ. పీఎంఎల్ఏ సెక్షన్ 17 ప్రకారం తెలంగాణ, ఢిల్లీ, ఏపీ, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, తమిళనాడు ఇతర ప్రాంతాల్లోని 24 స్థానాల్లో సోదాలు నిర్వహించామని చెప్పింది. ఇప్పటివరకు లిక్కర్ స్కాంలో 18 మందిని అరెస్ట్ చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ కేసులో బెయిల్ పై ఉన్న శరత్ చంద్రా రెడ్డిని ఏ7గా, రాఘవ మాగుంటను ఏ18గా, ఏ 32గా కవిత పేరును ఈడీ పేర్కొంది. మొత్తం 49 మందిని ఈడీ అధికారులు విచారించారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50(2), (3) ప్రకారం.. కవిత, మాగుంట శ్రీనివాసులు, రాఘవ మాగుంట, గోపి కుమరన్, శరత్ చంద్రా రెడ్డి, సమీర్ మహేంద్రు, దినేశ్ అరోరా, అరుణ్ పిళ్లై, వి. శ్రీనివాస్ ఇతరుల వాంగ్మూలాల రికార్డు చేసినట్లు ఈడీ తెలిపింది.మరోవైపు లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగించారు. జూన్ 7వరకు కస్టడీ పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు చెప్పింది. అదే రోజున సీబీఐ చార్జ్ షీటు దాఖలు చేయనుంది.


## ఉమ్మడి రాజధాని బంధానికి తెర

- ఇకపై తెలంగాణకు హైదరాబాద్ శాశ్వత రాజధాని



**టి మీడియా, జూన్ 3, హైదరాబాద్:**
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య పదేళ్లపాటు కొనసాగిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ బంధానికి తెరపడింది. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసింది. ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5 ప్రకారం%౩% జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్ ను ఏపీ, తెలంగాణకు 10 ఏళ్లపాటు హైదరాబాద్ ను ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించింది కేంద్రం. ఆ గడువు పూర్తి కావటంతో తెలంగాణకు ఇక నుంచి హైదరాబాద్ శాశ్వత రాజధానిగా ఉండనుంది. అయితే విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల ప్రాణ, ఆస్తి, రక్షణ, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. ఇప్పుడీ గడువు ముగియడంతో ఈ బాధ్యతను ప్రభుత్వం చూసుకుంటుంది. ఏపీకి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లోనే అమరావతిని రాజధానిగా ప్రకటించి పాలన అందించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్ మూడు రాజధానులు ప్రకటించినప్పటికీ.. అమరావతి కేంద్రంగానే పాలనను కంటిన్యూ చేశారు. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్ లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించారు.సోమాజిగూడలోని రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన కొన్న భవనాల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పదేళ్ల తర్వాత కూడా కొనసాగించాలనే అంశంపై రాజకీయ పార్టీలు ఏవీ స్పందించలేదని ఎక్స్ వేదికగా జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు లక్ష్మీనారాయణ విమర్శించారు. ఇక ఆ దేవుడే ఏపీని ఆదుకోవాలని లక్ష్మీ నారాయణ అన్నారు.మరోవైపు మాజీ పీసీసీ చీఫ్ డా సాకే శైలజానాథ్ విచారం వ్యక్తం చేస్తూ హైదరాబాద్?ను ఉమ్మడి రాజధానిగా మరో 10 సంవత్సరాలు పొడిగించాలని డిమాండ్ చేశారు.

## ఏపీలో కౌంటింగ్‌కు సర్వం సిద్ధం : సీఈవో ఎంకే మీనా




**టి మీడియా, జూన్ 3,విజయవాడ:**
ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సీఈవో ఎంకే మీనా తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని.. ముందుగా పోస్టల్ బ్యాలెట్‌ను.. తర్వాత ఈవీఎం బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారని తెలిపారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా రావడంతో వీటికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏపీలో మొత్తం 3.33 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని.. 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని తెలిపారు. 26,473 మంది హౌమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేసినట్లు తెలిపారు. 26,721 మంది సర్వీసు ఓటర్లు కూడా ఎలక్ట్రానిక్ విధానంలో ఓటు వేసినట్లు తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గాలకు 2,443 ఈవీఎం టేబుళ్లు, 443 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు.. అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,446 ఈవీఎం టేబుళ్లు, 557 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఈసీ నియమించిందన్నారు. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారని.. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలులో ఉందని.. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరించామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదని.. మీడియాకు మాత్రం నిర్దేశించిన వరకు ఫోన్లు తీసుకెళ్లవచ్చని తెలిపారు.

# అధిక వడ్డీల ఆశ చూపి, రూ.50 కోట్లు టోకరా

- నిందితుని ఇంటివద్ద బాధితులు అందోళన

**టి మీడియా, జూన్ 3,హైదరాబాద్:**

అధిక వడ్డీల ఆశ చూపి, సుమారు రూ.50 కోట్లు టోకరా వేసిన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తమతో తీసుకున్న డబ్బు తిరిగి చెల్లించాలని నిందితుని ఇంటివద్ద బాధితులు అందోళనకు దిగారు.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. పది రూపాయల వడ్డీ ఆశ చూపి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, రాఘవేంద్ర నగర్ కాలనీలోని చుట్టూ ప్రక్కల కాలనీ వాసుల వద్ద సుమారు రూ.25 కోట్లు భాషెట్టి నాగరాజ్ వసూలు చేసారని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి వద్ద సుమారు రూ.5 లక్షల నుండి రూ.20 లక్షల పైన వసూలు చేసినట్లు తెలిపారు. కొందరి నుండి క్రిడిట్ కార్డ్‌లు తీసుకుని అందులో నుండి డబ్బు చెల్లించుకుని తీరా ఇవ్వాలని అడిగినందుకు మూడు నెలలుగా అందుబాటులో లేడని పేర్కొన్నారు. మూడు నెలల ముందే మేడిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని మూడు నెలలుగా బాధితుల డబ్బుల సమస్య కొలిక్కి రాకపోవడంతో నాగరాజు ఇంటి ముందు ఆందోళనకు దిగామని తెలిపారు. నాగరాజు తమకు కనబడకుండా తప్పించుకు తిరుగుతున్నాడని, వెంటనే తమకు ఇవ్వవలసిన డబ్బు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.



### స్నేహం ముసుగులో..

స్నేహం ముసుగులో తాను తన భార్యతో కలిసి తనతో రూ.3 లక్షల నగదు, రూ.7 లక్షలు క్రెడిట్ కార్డు నుండి మొత్తం రూ.10 లక్షలు తీసుకుని 3 నెలలు వడ్డీ చెల్లించాడు. ఇప్పటి వరకు తిరిగి చెల్లించడం లేదు. క్రెడిట్ కార్డు కంపెనీ వాళ్ళు డబ్బు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని, తనలా కాలనీలో చాలా మంది దగ్గర ఇలానే తీసుకుని తిరిగి ఇవ్వడం లేదు. తెలిసి అందరం కలిసి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశాం. పోలీసులు పట్టించుకోకపోతే ఉప్పల్ ఏసీపీకి ఫిర్యాదు చేశాం. తమ డబ్బులు తమకు ఇప్పించేలా వెంటనే పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి.

# బోల్తా పడిన ప్రయివేటు బస్సు

- విజయవాడకు చెందిన మహిళ మృతి
- 19 మందికి గాయాలు



**టి మీడియా, జూన్ 3,పల్నాడు :**

రోడ్డుపై విరిగిపడ్డ చెట్టు కొమ్మను తప్పించబోయి కర్ణాటక రాష్ట్రం గంగావతి నుండి యానం వైపు వెళ్తున్న తులసి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా పడటంతో మహిళ మృతి చెందగా, పదిమంది గాయాల పాలైయ్యారు. ఈ ఘటన పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పెట్లూరువారిపాలెం గ్రామ సమీపంలో గుంటూరు కర్నూలు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. సోమవారం తెల్లవారుజామున వాటిల్లిన ఈ ప్రమాదం గురించి స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం%ొ% కురిసిన కొద్దిపాటి వర్షానికి ఈదురు గాలులకు రోడ్డుపై విరిగిపడ్డ చెట్టుకొమ్మను తప్పించే క్రమంలో వేగం అదుపు తప్పి బస్సు బోల్తా పడిందన్నారు. ఆ సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న 39 మంది ప్రయాణికులలో విజయవాడకు చెందిన దివ్య (32) మహిళ మృతి చెందగా , బస్సు డ్రైవర్ తో సహా మరో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా 19 మందికి స్వల్ప గాయాలయ్యాయి. బస్సు బోల్తా పడడంతో నిద్ర మత్తులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా ఏం జరిగిందో తెలియక హాహాకారాలు చేశారు. విషయం తెలుసుకున్న గ్రామీణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి సమీక్షించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించి క్షతగాత్రులను నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సు కింద చిక్కుకున్న దివ్య మృతదేహాన్ని జేసిబి సాయంతో బయటకు తీసి నరసరావుపేట ఏరియా ఆస్పత్రి శవాగారానికి తరలించారు. ప్రమాదం సమయంలో మృతురాలు దివ్యతో ఉన్న 10 ఏళ్ల కొడుకు వరుణ్ కి స్వల్ప గాయాలయ్యాయి. మృతదేహానికి పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు ఎస్.ఐ రోశయ్య పేర్కొన్నారు. మృతురాలి బంధువులు, క్షతగాత్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

# చంద్రగిరిలో భారీగా మద్యం, మరణాయుధాలు స్వాధీనం

**టి మీడియా, జూన్ 3,రామచంద్రపురం(చంద్రగిరి) :**



కర్ణాటక రాష్ట్రం నుండి టెంపో ట్రావెలర్ వాహనంలో కర్ణాటక మధ్యాన్ని తిరుపతికి తరలిస్తుండగా పట్టుబడింది. సోమవారం చంద్రగిరి సీఐ ఎం రామయ్య ఆధ్వర్యంలో చంద్రగిరి జాతీయ రహదారి వద్ద చంద్రగిరి పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా తనిఖీలు చేస్తుండగా కర్ణాటక భారీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనంలో మరణాయుధాలు ఉన్నట్లు స్థానికులు అంటున్నారు. దీంతో మద్యం, మరణ ఆయుధాలు ఎవరు తీసుకురమ్మంటే తీసుకొచ్చారు..? ఎందుకోసం తీసుకొచ్చారు..? ఎక్కడికి తరలిస్తున్నారు..? అనే కోణంలో చంద్రగిరి పోలీసులు విచారణ చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ తిరుపతిలో మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు సందర్భంగా హింసాత్మక దాడులు చేపట్టేందుకు కుట్రలో భాగంగానే ఈ తరలింపులు జరుగుతున్నాయని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు రోజులకు ముందుగానే భారీగా తిరుపతికి కర్ణాటక మద్యం, తరలించారేమోనని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తిరుపతి జిల్లా పోలీసులు ఇంకా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఓట్లు లెక్కింపు కేంద్రం వద్ద, చంద్రగిరి నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ.. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం పోలీసులకు చాలెంజ్గా మారింది. పూర్తి వివరాలను చంద్రగిరి పోలీసులు మీడియా సమావేశం ద్వారా వెల్లడించనున్నట్లు సిఐ రామయ్య తెలిపారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రం సాధించి పది సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం వనపర్తి పట్టణంలో వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్లు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ , జిల్లా గ్రంధాలయం సంస్థ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు బి లక్ష్మయ్య టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ తెలంగాణ జేఏసీ చైర్మన్ వేణుగోపాల్ నాయుడు , జత్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్రపాలకులు పరిపాలించినప్పుడు నీళ్లు లేక నిధులు లేక ఉద్యోగాలు లేక ప్రాజెక్టులు లేక ఎన్నో అవస్థలు పడుతున్న తరుణంలో తెలంగాణ ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేసిన కేసీఆర్ గారు వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పది సంవత్సరాలు పరిపాలించి సస్యశ్యామలం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గ్రంథాల సంస్థ మాజీ అధ్యక్షులు బి లక్ష్మయ్య, జెవిసి చైర్మన్ మండల వేణుగోపాల్ నాయుడు, జేఏసీ నాయకులు జాతర నాయక్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, కౌన్సిలర్లు బండారు కృష్ణ, నాగన్న యాదవ్, తిరుమల్, ప్రేమనాథరెడ్డి, స్టార్ రహీం, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ గంధం నాగరాజ్, రైతు నాయకులు డి దానేలు, ఇంతియాజ్, పోతులపల్లి రాజు, పోతులపల్లి వెంకటేష్, నందిమల్ల రమేష్, గోర్ల బాలయ్య, ఏర్పుల తిరుపతయ్య, నిరంజన్, ఘనోజు, రవికుమార్, ముద్దుసా, కర్ణం, కిట్టు, వెంకట్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## సార్వత్రిక ఎన్నికల సంగ్రామం రిజల్ట్స్‌కు కౌంట్‌డౌన్

(మొదటిపేజీ తరువాయి..)

లెక్కింపు చేపట్టనున్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ లేనిచోట 8 గంటలకే ఈవీఎం ఓట్ల లెక్కింపు మొదలుకానుంది. ఏపీలో జగన్ నేతృత్వంలోని వైసీపీ, ఎన్డీఏ కూటమి (టీడీపీ, జనసేన, బీజేపీ) మధ్య తీవ్ర పోటీ ఉండనుంది.అలాగే.. ఒడిశా అసెంబ్లీ ఫలితాలు కూడా విడుదల కానున్నాయి. ఇక్కడ, బీజేపీ, బీజేడీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోరు నెలకొంది.అయితే, ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభమైన తర్వాత 11 గంటల వరకు ట్రెండ్స్ వెలువడనున్నాయి. అలాగే.. మధ్యాహ్నం 12 నుంచి 1 గంట లోపు ఫలితాలపై ఓ అంచనా వస్తుందని ఎన్నికల అధికారులు పేర్కొంటున్నారు.

## ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు

(మొదటిపేజీ తరువాయి..)

ఆయన మాట్లాడుతూ.. 'ఈ ఎన్నికల్లో ఓటు వేసిన సీనియర్ సిటిజన్స్, మహిళలకు సెల్యూట్ చేస్తున్నామని చెబుతూ.. ప్రెస్‌మీట్‌లోనే ఓటర్లకు స్టాండింగ్ ఓయేషన్ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో మొత్తం 642 మిలియన్ల ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏడు విడతల పోలింగ్ విజయవంతంగా జరిగింది. రికార్డుస్థాయిలో ఓటర్లు ఓటు వేశారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించింది. ఈసారి ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళలు ఓటు వేశారు. మన దేశంలో ఓటు వేసిన వారి సంఖ్య జి-7 దేశాల జనాభాకు ఒకటిన్నర రెట్లు ఎక్కువ. ఇక జమ్మూ కాశ్మీర్‌లో నాలుగు దశాబ్దాల్లో జరగనంత పోలింగ్ జరిగింది. ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేవలం రెండు రాష్ట్రాల్లోని 39 ప్రాంతాల్లో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. అక్కడే రీపోలింగ్ అవసరముంది. మిగిలిన 27 రాష్ట్రాల్లో రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదు. రేపు జరగబోయే ఎన్నికల కౌంటింగ్‌కి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశాము.' అని ఆయన అన్నారు.

## ఎంపీ అభ్యర్థులతో సీఎం జూమ్ మీటింగ్

(మొదటిపేజీ తరువాయి...)

సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అభ్యర్థులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. కౌంటింగ్ పూర్తయ్యేవరకు అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థులకు సూచించారు.ఎంపీ అభ్యర్థులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చెప్పారంటే..కౌంటింగ్ సమయంలో అభ్యర్థులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి.పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు.పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎం కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్ గా పంపాలిసీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూసుకోండి.ప్రతీ రౌండ్ లో కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.ప్రతీ ఒక్కరి దగ్గర 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి.ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి.ప్రతీ అభ్యర్థి వీటన్నింటిపై అవగాహనతో ఉండాలి.



## పలు రెస్టారెంట్లకు జరిమానా విధించిన కమిషనర్

**టీ మీడియా, జూన్ 3, గోదావరిఖని ప్రతినిధి:**

కుళ్లిపోయిన చికెన్ గడువు తేదీ దాటిన పదార్థాలతో ఆహారాన్ని తయారు చేస్తున్న రెస్టారెంట్ కు రామగుండం నగర పాలక సంస్థ అధికారులు జరిమానా విధించారు. రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య విభాగం సిబ్బంది సోమవారం ఐబి కాలనీలోని వైష్ణవి రెస్టారెంట్ లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో నిల్వ ఉంచి పాడైపోయిన కోడిమాంసం, గడువు తేదీ దాటిపోయిన పదార్థాలతో ఆహారం తయారు చేయడం గుర్తించి పదివేల రూపాయలు జరిమానా విధించారు. చట్టప్రకారం సదరు రెస్టారెంట్ పై చర్యలు తీసుకోవడానికి ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. ఈ తనిఖీలలో రామగుండం నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్, నాగభూషణం, సునీల్, హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం, ఎన్విర్నమె%శీ%టల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోకిరీలు హల్‌చల్

- అటవీ శాఖ అధికారిపై దాడి

**టి మీడియా, జూన్ 3,దండేపల్లి :**



మద్యం మత్తులో పోకిరీలు హల్‌చల్ సృష్టించి అటవీ శాఖ అధికారిపై దాడికి పాల్పడిన ఘటన మంచిర్యాల జిల్లా పరిధిలోని దండేపల్లి మండల పరిధిలో సోమవారం చోటుచేసుకుంది.ప్రతిరోజూ లాగే తపాలపూర్ గ్రామం శివారులో చెక్‌పోస్ట్ వద్ద సాయి అనే ఎఫ్‌బీవో వాహనాల తనిఖీ చేపడుతున్నాడు. ఈ క్రమంలోనే బాగా మద్యం సేవించిన నలుగురు చెక్‌పోస్ట్ దాటేందుకు ప్రయత్నించారు. అయితే, వారి వాహనాన్ని ఎఫ్‌బీవో సాయి అడ్డుకోవడంతో అక్కడే వివాదం రాజుకుంది. అదును చూసి ఆ నలుగురు పోకిరీలు అటవీ అధికారికి సాయిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రమైన గాయాలైన అధికారిని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం బాధితుడి ఫిర్యాదు మేరకు దాడి చేసిన నలుగురిని పోలీసులు అదుపులోకి విచారిస్తున్నారు.

# శ్రీలంకలో వరదలు..14మంది మృతి

**టి మీడియా, జూన్ 3,శ్రీలంక :**




శ్రీలంకలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో సంభవించిన వరదలు మరియు కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటివరకు సుమారు 14 మంది మరణించినట్లు ఆ దేశ విపత్తు నిర్వహణ కేంద్రం (%ణవీజ%) తెలిపింది. ఆదివారం రాజధాని కొలంబో సమీపంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులతో సహా కొందరు నీటిలో మునిగిపోయారు. 11 ఏళ్ల బాలిక, 20 ఏళ్ల యువకుడితో సహా మరికొందరు బురదలో సజీవ సమాధి అయ్యారని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. మే 21న రుతుపవనాలు తీవ్రరూపం దాల్చడంతో ఏడు జిల్లాల్లో చెట్లు కూలిపోవడంతో మరో తొమ్మిది మంది వ్యక్తులు చనిపోయారని తెలిపింది. నీటిపారుదల మరియు జలవిద్యుత్ కోసం కాలానుగుణ రుతుపవనాల వర్షంపై ఆధారపడిన శ్రీలంకలో వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచం వేడెక్కి న అది తరచుగా వరదలను ఎదుర్కొంటుందని నిపుణులు హెచ్చరించారు. దేశంలోని 25 జిల్లాల్లో 20 జిల్లాలు భారీ వర్షాలకు ప్రభావితమయ్యాయని, ప్రధాన నదుల ఒడ్డున నివసించే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేసినట్లు విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. కొలంబో యొక్క ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చే విమానాలు చిన్న విమానాశ్రయానికి మళ్లించబడ్డాయి. సోమవారం కూడా వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. బలమైన గాలులు మరియు ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ కేంద్రం తెలిపింది. గత వారం, మునిగిపోయిన ఏనుగుల ఏడు మృతదేహాలను వన్యప్రాణుల అధికారులు కనుగొన్నారు.

# పెళ్లి ఊరేగింపులో మృత్యుఘోష..

- ట్రాక్టర్ బోల్తా.. 13 మంది మృతి

**టి మీడియా, జూన్ 3,రాజ్‌గఢ్:**



మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా పిప్లోధిజాద్‌లో ఆదివారం అర్ధరాత్రి ట్రాక్టర్ ట్రాలీ బోల్తా పడిన ఘటనలో నలుగురు చిన్నారులు సహా 13 మంది మృతి చెందగా, మరో 15 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 13 మందిని జిల్లా ఆసుపత్రిలో చేర్చినట్లు రాజ్‌గఢ్ జిల్లా మేజిస్ట్రేట్ హర్ష్ దీక్షిత్ తెలిపారు. తలకు, ఛాతీకి తీవ్ర గాయాలు కావడంతో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం భోపాల్‌కు తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నా.. ప్రాణాపాయం లేదని ఆయన తెలిపారు. రాజస్థాన్ నుంచి వచ్చిన పెళ్లి ఊరేగింపులో వీరు పాల్గొన్నారని స్థానికులు తెలిపారు.రాష్ట్రపతి, ముఖ్యమంత్రి సంతాపం తెలిపారు మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురు మరణించారనే వార్త చాలా బాధాకరమని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ట్వీట్ చేశారు. తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.




## అమెరికాలో హైదరాబాద్ యువతి అదృశ్యం

- ఉన్నత చదువుల కోసం వెళ్లి

**టి మీడియా, జూన్ 3, డిల్లీ :**

ఉన్నత విద్యను అభ్యసించేందుకు విదేశాలకు వెళ్తున్న యువతీ, యువకులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా.. పలువురు విద్యార్థులు ప్రమాదాల్లో మరణించడం, మరికొందరిపై దాడులు జరగడం.. ఇంకొందరు అదృశ్యమవడం.. ఆందోళన కలిగిస్తోంది. వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు, కుటుంబాలు.. మనోవేదనకు గురవుతున్నాయి. అగ్రరాజ్యం అమెరికా లాంటి దేశాల్లో కూడా తెలుగు విద్యార్థుల మరణాలు, అదృశ్య ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా.. తెలంగాణ హైదరాబాద్ కు చెందిన యువతి.. అదృశ్యమైంది.. హైదరాబాద్ నగరానికి చెందిన 23 ఏళ్ల యువతి నితిషా కందుల అమెరికాలో అదృశ్యమైంది.. నితీషా కందుల కాల్ స్టేట్ యూనివర్శిటీ శాన్ బెర్నార్డినోలో చదువుతోంది.. ఆమె మే 28, 2024 నుంచి అమెరికాలో అదృశ్యమైనట్లు పోలీసులు తెలిపారు.నితీషా కందుల కాలిఫోర్నియాలోని లాస్ ఏంజెల్స్ నుంచి కనిపించకుండా పోయిందని.. ఆచూకీ తెలిస్తే చెప్పాలంటూ పోలీసులు ఈ సందర్భంగా ప్రకటన విడుదల చేశారు. ఈ విషయాన్ని ట్వీట్టర్ వేదికగా షేర్ చేశారు.

## కవిత జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

**టి మీడియా, జూన్ 3,న్యూఢిల్లీ :**




మద్యం కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీనీ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు జులై 3 వరకు పొడిగించింది. గతంలో ఆమెకు విధించిన కస్టడీ ముగియడంతో సోమవారం కోర్టులో హాజరుపరిచారు. కవితకు ఢిల్లీ మద్యం ఈడీ, సీబీఐ కేసుల్లో జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. లిక్కర్ పాలసీ మనీలాండరింగ్ కేసులో మార్చి 15 న కవిత అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. మార్చి 26 వరకు10 రోజుల ఈడీ కస్టడీ తర్వాత 14 రోజుల పాటు తీహార్ జైల్లో ఉన్నారు.

## ఎమ్మెల్సీ రఘురాజుపై శాసనమండలి ఛైర్మన్ వేటు

- వైసీపీ ఇచ్చిన ఫిర్యాదుతో నిర్ణయం

**టి మీడియా, జూన్ 3,అమరావతి:**



శృంగవరపుకోటకు చెందిన ఎమ్మెల్సీ రఘురాజుపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు వేటు వేశారు. పార్టీ ఫిరాయింపు కింద రఘురాజుపై వేటు పడింది. రఘురాజు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిన విషయం తెలిసిందే. దీంతో వైసీపీ ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ జరిపి మండలి ఛైర్మన్ నిర్ణయం తీసుకున్నారు. రఘురాజుపై చర్యలు తీసుకోవాలంటూ మండలిలో వైసీపీ విప్ పాలవలస విక్రాంత్ కొన్ని రోజుల క్రితం ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై మండలి ఛైర్మన్ విచారణ జరిపారు. వివరణ ఇవ్వాలని రఘురాజుకు పలుసార్లు చెప్పారు. అందుకు ఆయన వెళ్లలేదు. దీంతో ఇవాళ రఘురాజుపై సస్పెన్షన్ వేటు పడింది.ఈ ఏడాది మార్చి 14న రఘురాజు భార్య సుధారాణి నేతృత్వంలో పలువురు వైసీపీ నేతలు కూడా టీడీపీలో చేరారు. వారంతా అప్పట్లో టీడీపీ నేత నారా లోకేశ్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. వారిలో 15 మంది సర్పంచులతో పాటు 17 మంది ఎంపీటీసీలు కూడా ఉన్నారు.



## స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించిన జిల్లేల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**
పాలిసెట్ ఫలితాలలో వనపర్తి పట్టణంలో విజ్ డమ్ అకాడమీకి చెందిన విద్యార్థులు రాష్ట్రంలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం జరిగింది. ప్రిటిన్ ప్రణవ్ 110/120 స్టేట్ ర్యాంక్314 ,అభిరామ్ 104/120 స్టేట్ ర్యాంక్ 712 , సాయి భరత్ 102/120 స్టేట్ ర్యాంక్ 991.విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి అభినందించి, శాలువలు కప్పి సన్మానించడం జరిగింది. చిన్నారెడ్డి మాట్లాడుతూ మంచి చదువులు చదివి వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని. అత్యున్నతమైన జాబులల్లో సెటిల్ కావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ,వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి. కృష్ణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, భాస్కర్, రాగి వేణు, అబ్దుల్లా, విజ్ డమ్ అకాడమీ ఉపాధ్యాయులు. పెద్దమందడి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో విషసంస్కృతి తెచ్చిన రేవంత్ రెడ్డి

- ఎం.ఎల్.సి ఎన్నికలో పోటీ చేసే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎల్.సి ఎన్నికలో నవీన్ రెడ్డి విజయం ప్రజస్వామ వ్యవస్థకు స్ఫూర్తి అని అన్నారు.ఈ ఎన్నికలో బలం లేకున్నా రాజకీయాలలో ప్రలోభాలకు తెరతేసి అభ్యర్థిని నిలిపిన ఘనత రేవంత్ రెడ్డిది అని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజం అని అంతమాత్రాన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తాం,బొందపెడతాం అని రేవంత్ రెడ్డి మాట్లాడాడని తీవ్రంగా ఖండించారు. 25ఏండ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం 14ఏండ్లు పోరాట పటిమ 10ఏండ్లు అధికారంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన ఘనత కెసిఆర్ ది అని అటువంటి బి.ఆర్.ఎస్ పార్టీని వంద రేవంత్ రెడ్డిలు వచ్చిన ఏమి చేయలేరని అన్నారు. ఇప్పటికైనా అభివృద్ధిపై దృష్టి పెట్టి హామీలు అమలు చేయాలని కోరారు. కె.సి.ఆర్ చేసిన అభివృద్ధినీ చేరిపివేయాలన్న కుట్రను ప్రజలు తీరస్కరిస్తారని అన్నారు.జూపల్లి కృష్ణారావునీ మంత్రివర్గం నుండి



తొలగించాలి.రాజకీయ హత్యలపై నిష్పక్షపాత విచారణ జరగాలి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పార్లమెంట్ అభ్యర్థి నాగర్ కర్నూల్,వనపర్తి జిల్లా ప్రాంతాలు జూపల్లి కృష్ణారావు వల్ల కల్లోలిత ప్రాంతాలుగా మారుతున్నాయని అన్నారు. లక్ష్మీపల్లి గ్రామములో బొడ్డు.శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 11రోజులూ అవుతున్న నేటికీ హంతకులను పట్టుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 6నెలల కాలంలో రెండు హత్యలు, ఒక హత్యాయత్నం,దాడులు పెరిగిపోయాయని పార్టీ నాయకులకు బెదిరింపులు ఎక్కువైనాయి అని అన్నారు. సి.ఎం రేవంత్ రెడ్డి పేగులు తీసి మెడల వేసుకుంటా, ఇతర పార్టీ నాయకులను బొందుపెట్టు వంటి మాటలతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు.నవీన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన జెడ్పిటిసి, ఎంపిటిసి ,కౌన్సిలర్స్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలియజేశారు.కక్షసాధింపు చర్యలు మానుకొని ప్రజాస్వామ్యయుతంగా పాలన చేయాలని హితవు పలికారు.
ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,ఎం.పి.పి కృష్ణా నాయక్, జెడ్పిటిసి లు రఘుపతి రెడ్డి,శామ్య నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,బాలేశ్వర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం.రాళ్ళ.కృష్ణయ్య, వెంకటయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి జాత్రు నాయక్ మహేశ్వర్ రెడ్డి నరసింహ సూర్యవంశం గిరి చిట్యాల రాము జోహేబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సెక్రటేరియట్‌లో వాస్తు మార్పులు

**టి మీడియా, జూన్ 3,హైదరాబాద్**
: తెలంగాణ సచివాలయంలో మరోసారి వాస్తు మార్పులు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు సెక్రటేరియట్ ప్రధాన ద్వారం నుంచి సీఎం కాన్వాయి సెక్రటేరియట్‌లోకి వచ్చేది. కానీ ఇకపై వెస్ట్ గేట్ నుంచి లోపలికి వచ్చి నార్త్ ఈస్ట్ గేట్ నుంచి బయటకు వెళ్లిపోనున్నట్లు సమాచారం. ఇక సౌత్ ఈస్ట్ ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నతాధికారుల రాకపోకలు జరగనున్నాయి.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వాస్తు మార్పులు చేయించారు. గతంలో ఆరో అంతస్తులో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయాన్ని తొమ్మిదో అంతస్తులోకి మార్చాలని నిర్ణయించారు. ప్రస్తుతం తొమ్మిదో అంతస్తులో సీఎంవో ఏర్పాటు కోసం పనులు కొనసాగుతున్నాయి. వీటితో పాటు సెక్రటేరియట్ లోపల మరికొన్ని మార్పులు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది.



## గోడకూలి ఇద్దరు చిన్నారులు మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**టి మీడియా, జూన్ 3,హైదరాబాద్ :**
రాజేంద్రనగర్‌లోని బాబుల్‌రెడ్డి నగర్‌లో విషాదం చోటు చేసుకుంది. రాత్రి కురిసిన వర్షానికి ఇంటి ప్రహరీ గోడ కూలిబాలిక 8(నూర్జహాన్), బాలుడు 3(ఆసిఫ్ పర్వీన్) మృతి చెందగా.. మరో ఇద్దకి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వెంటనే చికిత్స కోసం క్షతగాత్రులను హాస్పిటల్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## జహంగీర్ కుటుంబానికి అండగా ఉంటాం

- ఎమ్మెల్యే మాధవరంకృష్ణారావు

**టి మీడియా, జూన్ 3,బేగంపేట్:**
జహంగీర్ కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్ బేగంపేట్ డివిజన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు జహంగీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కాలును కోల్పోవాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు బేగంపేట్ కార్పొరేటర్ మహేశ్వరితో కలిసి సోమవారం జహంగీర్‌ను హాస్పిటల్స్‌లో పరామర్శించారు.జహంగీర్ కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలోనే ప్రతి కార్యకర్తకు సరైన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్‌యాదవ్, నాయకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామి అలంకారంలో వేణుగోపాలుడి అభయం

**టి మీడియా, జూన్ 3,తిరుపతి:**



కార్వేటినగరం శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరవ రోజైన సోమవారం ఉదయం 7.30 గంటలకు శ్రీ కోదండ రామస్వామి అలంకారంలో హనుమంత వాహనంపై శ్రీ వేణుగోపాల స్వామి భక్తులకు అభయమిచ్చారు.మంగళ వాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ ఆలయ మాడ వీధుల్లో కోలాహలంగా వాహనసేవ జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతుల సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.వాహన సేవలో ఆలయ ఏఈఓ శ్రీ పార్థసారథి, సూపరింటెండెంట్ శ్రీ సోమ శేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## సోనియాగాంధీ పై అనుచిత వాక్యాలను ఖండించిన జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర మించిన సోనియా గాంధీని ముఖ్య అతిథిగా రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానించడాన్ని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సోనియా గాంధీని రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏ విధంగా పిలుస్తారు అని వ్యంగంగా మాట్లాడారు. సోనియా గాంధీని జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆహ్వానిస్తే, ఆ పిలుపును తప్పు పడుతూ దేశానికి స్వాతంత్ర్యం ఇచ్చిన బ్రిటన్ రాణీని కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పిలవాలని బ్రిటన్ రాణీతో సోనియా గాంధీని పోల్చడం మాజీ మంత్రి అవివేకానికి నిదర్శనమని ఆయన అన్నారు . తెలంగాణ ప్రజానీకానికివెంటనే క్షమాపణ చెప్పకుంటే మాజీ మంత్రి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇకముందు ప్రభుత్వంపై కానీ కాంగ్రెస్ నాయకుల పైన కానీ అనుచిత వాక్యాలు చేస్తే బిఆర్ఎస్ నాయకుల ఇండ్ల ముట్టడి జరుగుతుందని హెచ్చరించారు. రాష్ట్రం స్థాయిలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అడ్డుకుంటారని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సోనియా గాంధీ కృషి వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందంటూ ప్రసంగించడం నిజమే కదా. ఆ శాసనసభలో ఉన్న నీవు ఆ వాక్యాలు తప్పు అని ఎందుకు ఖండించలేదు నిరంజన్ రెడ్డి. సోనియాగాంధీ వల్లే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది అనేదినిజం కాబట్టే ఆరోజు చట్టసభలో నీవు సైలెంట్ గా ఉన్నావ్ . సోనియా గాంధీ గారికి రెండు పర్యాలు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చిన ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ ని ప్రధానమంత్రిని చేశారు కానీ ఆమె కాలేదు అని అన్నారు.
మలి విడత ఉద్యమం, తొలివిడత ఉద్యమం ,ఆలు పెరగని ఉద్యమాలు , అలసిపోని పోరాటాలు, ఎంతోమంది ఆత్మబలి దానాలు ,ప్రాణ త్యాగాల ఫలితంగా, సోనియాగాంధీ ఉక్కు నిర్ణయం ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు.అదివారం జరిగిన ఉప ఎన్నికల ఫలితాలలో బిఆర్ఎస్ పార్టీ విజయం సబ్బలు జరుసుకుంటున్నారు, కానీ గతంలో ఉన్న సిట్టింగ్ స్థానాన్ని మాత్రమే కైవసం చేసుకుంది అని అన్నారు. 2018లో బిఆర్ఎస్ పార్టీకి 1000 మందికి పైగా ప్రజా ప్రతినిధులు ఉన్నారు కాంగ్రెస్ పార్టీకి రెండు వందల మందికి పైగా ప్రజాప్రతినిధులు మాత్రమే ఉన్నారు అలాంటిది నిన్న ఫలితాలలో కాంగ్రెస్ పార్టీకి 650 పైగా ఓట్లు రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గతం కన్నా ఎక్కువ ఓట్లు రాబట్టి పుంజుకుంది నైతిక గెలుపు కాంగ్రెస్ పార్టీది అనిగుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, వనపర్తి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి. కృష్ణ, వనపర్తి జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, అనీష్, రమేష్, రామరాజు, పెద్దమందడి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, గోపాల్ పేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపు శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు

**టీ మీడియా, జూన్ 3, రామకృష్ణాపూర్:**



క్యాతనపల్లి మున్సిపాలిటీరామకృష్ణాపూర్ లోని ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ నందు సమీక్షా ఆర్ట్స్ అకాడమీతో నిర్వహించబడుతున్న సమ్మర్ క్యాంపు శిక్షణ శిబిరం ముగింపు వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆర్కెపి ఎస్సై రాజశేఖర్, క్రిస్ట్ హై స్కూల్ ఫాదర్ బినోయ్ మతి,ఈవెంట్ ఫౌండర్ ఎర్రబెల్లి మెర్సీరాణి లు మాట్లాడుతూ సమ్మర్ క్లాస్ లు ప్రారంభించి 11 విభాగాలలో,100 మంది విద్యార్థులతో,30 రోజులలో విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.మొన్నటిదాకా పుస్తకాలతో కుస్తీ పట్టిన విద్యార్థులు,ఇంట్లో మొబైల్స్ కు పరిమితం కాకుండా ఈ శిబిరంలో కొత్త నైపుణ్యాలను నేర్చుకున్నారని అన్నారు.ఈ క్యాంపుకు సహకరించిన గురువులకు,పిల్లల పేరెంట్స్, ఆల్ఫాన్సా కాన్వెంట్ హై స్కూల్ కరెస్పాండెంట్ సిస్టర్ జీనారోస్, హెడ్ మినిస్టర్ బ్లెస్సి సిస్టర్,సమీక్ష అకాడమీ డైరెక్టర్ ఎర్రవెల్లి శ్రీనివాస్ కి,ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులు నేర్చుకున్న స్కిల్స్ ను ప్రదర్శించి వారి ప్రతిభను కనబరిచారు.అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని,విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా,మెడల్స్, మెమొంటోస్,ప్రశంసాపత్రాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కూచిపూడి మాస్టర్ డాక్టర్ ఎండి.మోహినుద్దీన్,పిల్లలకు క్యాంపులో స్కిల్స్ నేర్పించిన గురువులందరూ,పిల్లల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## అభిరుచికి ప్రాణం పోస్తున్న కళాకారుడు

- పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**



పిల్లలలోని అభిరుచికి ప్రాణం పోస్తున్న కళాకారుడు బస్ లింగయ్య అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గత నెల రోజులుగా వనపర్తి పట్టణంలో పిల్లలకు చిత్రకళలో శిక్షణనిస్తున్న ప్రముఖ చిత్రకారుడు బస్ లింగయ్య క్యాంప్ ను సాహితీ కళా వేదిక సభ్యులు సోమవారం సందర్శించారు.దాదాపు ముప్పై మంది విద్యార్థులు ఈ వేసవి సెలవులలో ఆయనతో చిత్రలేఖనంలో శిక్షణ పొందుతూ అందులో నైపుణ్యాన్ని సాధిస్తున్నారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ కేవలం చదువే పరమావధిగా భావిస్తున్న తరుణంలో పిల్లల్లోని ఆసక్తిని గమనించి వారిని ఆ రంగంలో ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. కళలు మానసిక ఆనందం తో పాటు,ఏకాగ్రతను పెంపొందిస్తాయని శంకర్ గౌడ్ తెలిపారు.36సంవత్సరాలు డ్రాయింగ్ మాస్టర్ గా పనిచేసి రిటైర్ అయిన బస్ లింగయ్య తన తీరిక సమయంలో కళల పట్ల పిల్లలకు అభిరుచిని కలిగించడం ప్రశంసనీయమని అన్నారు. కళావేదిక ప్రతినిధులు ఆయనను శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.ఈనాటి కార్యక్రమంలో సాహితీవేత్తలు జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,గంధం నాగరాజు,బండారు శ్రీనివాస్,బోజ్జి బాబు,విద్యార్థులు పాల్గొన్నారు.




## వాహన యజమానుల సమస్యలు పరిష్కరించాలి

**టీ మీడియా, జూన్ 3, గోదావరిఖని ప్రతినిది**
అద్దె వాహనాల సమస్యలు పరిష్కరించాలని ది సింగరేణి ఆల్ ఏరియా భూ నిర్వాసితుల అద్దే వాహన యజమానుల అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ సీఎం పీఎఫ్ సమస్యలపై సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. దానికి సింగరేణి యాజమాన్యం 2023 మే నెలలో బిల్లులో 15 శాతం హెూల్డ్ లో పెట్టీ 85 శాతం హడక్ పేమెంట్ కింద ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సుప్రీం కోర్టు ఆర్థర్ ప్రకారం 2023 నుండి బిల్లులో 15 శాతం అడక్ పేమెంట్ డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు. సింగరేణి కంపెనీలో నడుస్తున్న వాహన డ్రైవర్లకు 12 గంటలు పని లేబర్ యాక్ట్ ప్రకారం లేనందున 8 గంటలకు సీఎం పి ఎఫ్ చెల్లించాలని, 26 రోజుల పని దినాలకు సీఎం పి ఎఫ్ చెల్లించాలని కోరారు. కొత్తగా పిలిచిన వాహన ఎండలలో యూనిట్ రేట్ పెంచడం జరిగిందని, కానీ ప్రస్తుతం నడుస్తున్న లైవ్ ఆర్డర్ వాహనాలకు రేట్లు పెంచి ఇప్పించాలని, లైవ్ ఆర్డర్ నడిచే వాహనాలకు ఐదు సంవత్సరాల కాలపనిమిది ఉండేలా చూడాలని వారు యాజమాన్యాన్ని కోరారు. లేకుంటే సమస్యలపై ఈనెల 5 నుంచి సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల అద్దెవాహన యజమానులు సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు తోట సమ్మయ్య, సుందిళ్ళ నాగరాజు, తాల్లపల్లి చేంద్రయ్య, తొడేటి సదానందం, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రాష్ట్ర జండా ప్రవీణ్ కుమార్ ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్,ఎం.పి.పి కృష్ణా నాయక్, జెడ్పిటిసిలు రఘుపతి రెడ్డి,శామ్య నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి,పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,బాలేశ్వర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కేమాణిక్యం.రాళ్ళ.కృష్ణయ్య, వెంకటయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి జాత్రు నాయక్ మహేశ్వర్ రెడ్డి నరసింహ సూర్యవంశం గిరి చిట్యాల రాము జోహేబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## మృతికి నివాళులు అర్పించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త చాకలి రాజశేఖర్ నిన్న మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి . వారి కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో చీర్ల జనార్దన్, రాగి వేణు, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**టీ మీడియా, జూన్ 3, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయం(రాజపేట)లో తెలంగాణ రాష్ట్ర జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ , ప్రజాప్రతినిధులు, పట్టణ,మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.